ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రకాశం జిల్లా హనుమంతునిపాడు మండల పరిధిలోని మహమ్మదాపురం ఉన్నత పాఠశాల నందు బుధవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 2023 జూన్ నెలలో ఇతర పాఠశాలకు బదిలీపై వెళ్లిన శ్రీ కొణిజేటి నారాయణ, మణిరాజ్, ఉమామహేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ ఉపాధ్యాయిని బృందం ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వై.శ్రీనివాసరావు ఇతర ఉపాధ్యాయులు నాగమణి, శ్రీభాస్కర్ రెడ్డి, వై.శ్రీనివాసరావు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాఠశాలలో తమ యొక్క అనుభవాలను పిల్లలతో పంచుకున్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

ప్రజల వద్దకి మన ప్రభుత్వం

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యలను నేరుగా పరిష్కరించిన ప్రభుత్వం వైసిపి అని కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని వెదుళ్ళ చెరువు పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం సర్పంచ్ పెరుగు తిరుపతమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల వద్దకు నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్నని ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో గొప్ప పరిపాలన జరుగుతుందని అన్నారు. రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ నెంబర్ పెరుగు మురళి కృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్ ,బీసీ సెల్ అధ్యక్షులు ఎలిక రమణయ్య, కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ కుప్పన బోయిన పద్మావతి తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ విజయసాయి రెడ్డి ఆధ్వర్యంలో తాడేపల్లిలోని వారి నివాసంలో జిల్లా స్థాయివిస్తృత సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ మంత్రి బాలినేనితో పాటుగా జిల్లా మంత్రి ఆదిమూలపు సురేష్, వరికూటి అశోక్‌బాబు తదితరులతో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

28, 29న రైతు సంఘం జిల్లా మహాసభలు ప్రదం చేయండి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలంలో నేడు రేపు అనగా 28, 29న జరుగు రైతు సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ప్రకాశం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రైతు సంఘం మహాసభలు త్రిపురాం తకం మండలం లోని ఆర్యవైశ్య అన్నదాన సత్రం జరుగు తున్నట్లు తెలిపారు. రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్, రాష్ట్రరైతుసంఘం అధ్యక్షులు పి. రామచంద్రరావు, ప్రకాశం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు హనుమరెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ మహాసభలకు రైతులు, రైతు సానుభూతిపరులు,కమ్యూనిస్టునాయకులు పాల్గొనాలన్నారు.

ఏసుక్రీస్తు చూపిన ప్రేమను కలిగి ఉండడమే నిజమైన క్రిస్మస్

దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-ముండ్లమూరు : లోకానికి ఏసుక్రీస్తు ప్రేమను కలిగి ఉండడమే నిజమైన క్రిస్మస్ అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని పోలవరం గ్రామంలో గల తెలుగు బాప్టిస్ట్ చర్చి నందు బుధవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం రెవరెండ్ అనపర్తి జాన్ ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. క్రిస్మస్ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అని ఆయన బోధించిన ప్రేమ, దయా, క్షమా గుణము, ప్రతి ఒక్కరి జీవితాలను కూడా వెలుగులతో నిండాలంటే ప్రతి వ్యక్తి ప్రేమ, దయ, కనికరం కలిగి ఉండాలని అన్నారు. రెవరెండ్ అనపర్తి జాను ప్రభాకర్ మాట్లాడుతూ క్రీస్తు మార్గమే ప్రపంచ జీవన శాంతి మార్గమని అన్నారు. వైసీపీ మండల కన్వీనర్ సూది దేవర అంజయ్య, వైస్ ఎంపీపీ బంకా రమణమ్మ నాగిరెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చింతాశ్రీనివాస్‌రెడ్డి, పసుపు గళ్ళుఉపసర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, పాలడుగు చిరంజీవి (మాజీ సైనికుడు) ఏరువా నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వరిగల సాగు చేయండి - అధిక ఆదాయం పొందండి

రైతులకు ఏవో సూచన

విశాలాంధ్ర-తాళ్లూరు : తక్కువ ఖర్చుతో, తక్కువ పెట్టుబడితో తక్కువ శ్రమతో వరిగల సాగు చేసి రైతులు అధిక దిగుబడిని పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులో బుధవారం క్షేత్ర పర్యటన సందర్భంగా వరిగల సాగు పంట భూమిని పరిశీలించారు. రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలలో వరిగలకు విశేష స్థానం ఉందని, దీని సాగు చేసి రైతులు లాభాలు పొందవచ్చని ఆయన తెలిపారు. గతంలో వరిగల సాగు ఎక్కువగా ఉండేదని కానీ ప్రస్తుతం ఎక్కువమంది రైతులు సాగు చేయడం లేదని ఆయన తెలిపారు. వరిగ విత్తనాలు తాళ్లూరు, కొత్తపాలెం రైతుల వద్ద అందుబాటులో ఉన్నాయని కిలో విత్తనాలు 70 రూ.కు లభిస్తాయని తెలిపారు. ఒక ఎకరాకు 6 నుండి 7 కిలోల విత్తనాలు సరిపోతాయని, 3 నెలలకు పంట దిగుబడి లభిస్తుందని, ఒక ఎకరాకు 10 నుండి 13 క్వింటాళ్ల వరిగలు దిగుబడిగా లభిస్తాయని ఆయన తెలిపారు. ప్రస్తు తం వరిగల క్వింటా రేటు 4500 రూపాయలు ఉందని, తక్కువ ఖర్చు, తక్కువ శ్రమతో, అధిక దిగుబడితో పాటు నికర ఆదాయం పొందవచ్చనితెలిపారు. వ్యవసాయశాఖ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఢిల్లీలో మందకృష్ణ మాదిగను కలిసిన ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగను మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తనకు సహకరించాలని ఉగ్ర కోరారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ ఎన్నికల సమయంలో కనిగిరి ప్రాంతానికి వచ్చి తన సామాజిక వర్గ ఓటర్లను కలసి ప్రచారం చేస్తామని ఉగ్రకు హామీ ఇచ్చారు.

అనారోగ్య కారణాలవల్ల వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయను

- వైసీపీలోనే కొనసాగుతా జగన్ పెట్టిన అభ్యర్థిని గెలిపిస్తా
- మూడు దశాబ్దాల కాలంలో జిల్లాకు మాగుంట కుటుంబం ఏం చేసిందో ఒకసారి ఆలోచించాలి
- గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు సంచలన నిర్ణయం

విశాలాంధ్ర-మార్కాపురం : తనకున్న అనారోగ్య కారణాలతో 2024 సంవత్సరంలో జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గం పోటీ చేయకుండా తప్పుకుంటున్నట్లు గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు సంచలన నిర్ణయాన్ని ప్రకటించారు. బుధవారం మధ్యాహ్నం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు.చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కూడా వైసిపి పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తనను కోరారని, అయితే అనారోగ్య కారణాల వలన ఎన్నికలకు దూరంగా ఉంటున్నట్లు ఆయన అన్నారు. 2009వ సంవత్సరంలో మెగాస్టార్ చిరంజీవి ప్రారంభించిన ప్రజారాజ్యం పార్టీ నుండి గిద్దలూరు నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలుపొందానని అన్నారు. అనంతరం పిఆర్పి కాంగ్రెస్ పార్టీలో విలీనం కావడంతో తామంతా నాటి కాంగ్రెస్ పార్టీలో చేరామని అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీలో చేరి 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైసిపి పార్టీ నుండి 23 మంది ఎమ్మెల్యేలను టిడిపి పార్టీలోకి చేర్చుకొని వారికి మంత్రి పదవులు ఇవ్వడాన్ని తాను వ్యతిరేకించారని, అలాంటి పరిస్థితుల్లో పార్టీని వీడి బయటకు వచ్చానని అన్నారు. అయితే 2018 డిసెంబర్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో ఆ పార్టీలోకి చేరి 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి రాష్ట్ర చరిత్రలోనే ముఖ్యమంత్రి జగన్ తరువాత 81,500 మెజారిటీకి పైగా ఓట్లతో గెలుపొందడం జరిగిందని అన్నారు. తాను గత 15 సంవత్సరాల రాజకీయ జీవితకాలంలో నిరంతరం ప్రజలతో మమేకమవుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాలు తిరిగారని అన్నారు. కొంతమంది కావాలనే దురుద్దేశంతో ఒక సామాజిక వర్గానికి తాను వ్యతిరేకమని, ఆ విధంగా ప్రజల్లో ముద్ర వేసే ప్రయత్నం చేసి వ్యక్తిగతంగా నన్ను మా కుటుంబాన్ని మానసికంగా వేధించారని ఆయన

ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరి దగ్గర కూడా ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందించానని అన్నారు. నియోజకవర్గంలో తనపై జరుగుతున్న దుష్ప్రచారం గురించి జిల్లాలోని పార్టీ పెద్దలకు అనేక సందర్భాలలో వివరించానని, అయినప్పటికీ ఎక్కడ స్పందన లభించలేదని ఆయన వాపోయారు. మూడు దశాబ్దాలుగా జిల్లా ప్రజలు మాగుంట కుటుంబాన్ని ఎంతో ఆదరించారని, అయితే వారు ఈ జిల్లాకు ఏం చేశారో ఒకసారి ప్రశ్నించుకోవాలన్నారు. దాదాపు 15 సంవత్సరాల పాటు తనను ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతు న్నట్లు గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు.

ఇప్పుడే కొండపి కూల్.. ఎస్ఎన్పాడు గరంగరం

- ముగిసిన కొండపి, ఎస్ఎన్పాడు సమీక్ష
- విజయసాయిరెడ్డి ముందే ఆగ్రహావేశాలతో - ఎస్ఎన్పాడు ఎమ్మెల్యే సుధాకర్బాబు, మంత్రి నాగార్జున
- కొండపి సమావేశంలో పాల్గొన్న మంత్రిసురేష్,
- అశోక్ బాబాబు, మాదసి వెంకయ్య, జూపూడి ప్రభాకర్
- ఎవరునష్టపోకుండా పలు నిర్ణయాలు
- మంత్రి సురేష్ కు మండల నాయకులను పరిచయం చేసిన వరికూటి

విశాలాంధ్ర-ఒంగోలు: నా ప్రాంతానికి వచ్చి ఎలా గెలుస్తావో నేను చూస్తాను.. నీ అనుమతి అవసరం లేదు.. ఎంతో కష్టప ఏర్పాటుచేసుకున్న నియోజకవర్గాన్ని కాజేస్తావా.. అంటు సంతనూతలపాడు నియోజకవర్గంకు చెందిన కొత్త, పాత ఇన్చార్జల ఆగ్రహావేశాలు ఒక వైపు... మేమంతా భాయిబాయి.. మంత్రికు మద్దతు తెలుపుతాం. మా మధ్య ఏ విభేదాలు లేవు మేమ చాలా కూల్ అంటు మరో వైపు కొండపి నియోజకవర్గ నాయకులు.. ఇలా తాడేపల్లిలో రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి సమక్షంలో ఎస్ఎన్పాడు, కొండపి నియోజకవర్గాల సమీక్షా సమావేశం జరిగింది. ప్రకాశం జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌ల మార్పు తరువాత తొలిసారిగా తాడేపల్లిలో కొండపి ఎస్ఎన్పాడు నియోజకవర్గాల సమీక్ష సమావేశం రిజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సంతనూతలపాడు సమీక్షా సమావేశంలో నాయకులు తీవ్ర ఆగ్రహానికి గురై ఉద్రికత్త పరిస్థితులు చోటు చేసుకున్నట్లు సమా చారం. రీజనల్ కో ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి, బాలినేని సమక్షంలో ఎస్ఎన్పాడు ఎమ్మెల్యే సుధాకర బాబ, మంత్రి మేరుగ నాగార్జున తీవ్రస్థాయిలో వాగ్వివాదం చేసుకోవడంతోపాటు ఒకరిపై ఒకరు ఆగ్రహాన్ని వ్యక్తంచేసుకున్నారు. ఎస్ఎస్ఎన్పడు ఎమ్మెల్యే సుధాకరా బాబు అధిష్టానం వద్ద ఎంతో కష్టపడి నియోజకవర్గాన్ని మార్చుకున్నానని ఇప్పుడు తన ప్రమేయం లేకుండా చేయడం మంచి విధానం కాదని కుండబద్దలు కొట్టారు ఒకా నొక దశలో నా అభిప్రాయం, ప్రమేయం లేకుండా ఎందుకు వస్తావని మంత్రి మేరుగ నాగార్జునపై ఆగ్రహించారు. దీంతో మంత్రి నాగార్జున సైతం ఎవరి అనుమతి అవసరం లేదు పార్టీ ఆదేశిస్తే అదే చేశానని అక్కడే ఉంటానని చెప్పడం వారిద్దరి మధ్య వాగ్వివాదం తీవ్రస్థాయికి చేరింది. నా నియోజవకర్గంల నన్ను నమ్ముకున్న క్యాడరు అన్యాయం జరిగే నేను చూస్తూ ఊరుకోను ఎలా తిరుగుతావో చూస్తాను అంటూ సుధాకరబాబు మంత్రి నాగార్జునతో అన్నట్లు సమాచారం.

సంతనూతలపాడు సమీక్ష అగ్రహావేశాలతో జరగ్గా కొండపి నియోజవర్గం సమీక్ష మాత్రం దీనికి భిన్నంగా చాలా కూల్గా గతంలో పనిచేసిన ఇన్చార్జ సాదకబాధకాలు వారికి భవిష్యత్తులో అందించే సహకారంతో మొదలైయ్యింది. ఎవరు నష్టపోవాల్సిన అవసరం లేదని అమేరకు న్యాయం జరుగుతుందని కొండపి సమీక్షలో నిర్ణయించారు. విజయసాయి రెడ్డితోపాటు బాలినేని శ్రీనివాసులరెడ్డి, మంత్రి ఆదిమూలపు సురేష్, వేమూరు ఇన్‌ఛార్జ్ వరికూటి అశోకబాబు, మాజీ కొండపి ఇన్‌ఛార్జ్ మాదాసి వెంకయ్య, జూపూడి ప్రభాకర్రావు పాల్గొన్నారు. వారందరు కొండపిలో ఈసారి వైకాపా గెలుపుపై చర్చించారు. కొండపిలో ఇన్‌ఛార్జ్ మార్పు పై స్థానిక నాయకులలో ఉన్న అసంతృప్తిని చల్లబరిచేందుకు చేయాల్సిన పనుల గురించి చర్చించారు. అనంతరం విజయవాడలోని మంత్రి సురేష్ ఇంటివద్ద వరికూటి అశోకబాబు కొండపి నియోజకవర్గంలోని మండల స్థాయి నాయకులను పరిచయం చేశారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

- కుందూరు నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-తర్లుపాడు : ఎంపీ లాండ్స్ నిధులతో మూడు వర్కులకు 15 లక్షల రూపాయల వ్యయంతో మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక ఎస్సీ పాలెం లోని ఏబీఎస్ చర్చి మెయిన్ బజార్లో మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు నాగార్జునరెడ్డి సీసీ రోడ్డు వేసేందుకు కొబ్బరికాయ కొట్టి రోడ్డుకు శంకు స్థాపన చేశారు. ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఎస్సీ పాలెంలో ఈ వీధి చాలా కాలం నుండి సిమెంట్ రోడ్డు లేక పోవడంతో వర్షాకాలంలో ప్రజలు చాలా ఇక్కట్లు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని ఎంపీ లాండ్స్ నిధులతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని విధాల సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియచేశారు. త్వరితగతిన ఈ వీధిని సీసీ రోడ్డు వేయించి కాలనీ వాసులకు అన్ని రకాలుగా మౌళిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి స్థానిక సర్పంచ్ పల్లె పోగువరాలు ఆధ్వర్యంలో ఘనస్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూ రెడ్డి భూలక్ష్మి రామ సుబ్బారెడ్డిలు, ఎంపీడీవో ఎస్ నరసింహులు, పంచాయతీ రాజ్ డీఇ, ఏఈ లు, మండల వైసీపీ కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, వైయస్సార్ జిల్లా కౌన్సిల్ కార్యదర్శి ఎస్. రామ సుబ్బారెడ్డి, జిల్లా యూత్ కార్యదర్శి కలువ రామాంజనేయ రెడ్డి,

మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మరియు కేత గుడిపి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్, సర్పంచులు గంట వెంకటరెడ్డి, టి రమణారెడ్డి, మండల సింగిల్ విండో అధ్యక్షుడు కుందూరు సత్యనారాయణ రెడ్డి, కుందూరు శ్రీకాంత్‌రెడ్డి, వై రాంరెడ్డి, పి. ఎబినేజర్, ఎస్సీ పాలెం ప్రజలు మండలస్థాయి అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులు పంటలను నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు రబీలో సాగు చేసిన పంటల వివరాలను ఈ క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. ప్రధాన పంటలైన వరి 80 ఎకరాలు, మొక్కజొన్న 115 ఎకరాలు, మినుము 180 ఎకరాలు, సెనగ 195 ఎకరాలు, పొగాకు 175 ఎకరాలు, మొదలగు పంటలు నమోదు చేయించుకున్నారు. 1701 ఎకరాలు పంట నమోదు జరిగినది. రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళ్లి పొలం పాస్ బుక్కు, ఆధార్ కార్డు జిరాక్స్ ఇచ్చి గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. వ్యవసాయ సహాయకుడు కే గిరిబాబు, రైతులు పాల్గొన్నారు.

పోలింగ్ బూతుల సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : స్థానిక బీజేపీ కార్యాలయంలో కనిగిరి అసెంబ్లీ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమ ణయ్య అధ్యక్షతన ప్రకాశం జిల్లా అధ్యక్షులు పివి శివా రెడ్డి, శక్తి కేంద్రాలు పోలింగ్ బూతుల జిల్లా ఇన్‌ఛార్జ్ సెగ్గం శ్రీనివా సరావు పర్యటనలో భాగంగా కేంద్రాలు మరియు పోలింగ్ బూతుల సమీక్ష సమావేశం జరిగింది. మండల కమిటీ నిర్మాణం అన్ని పోలింగ్ బూతు కమిటీల నిర్మాణం త్వరగా పూర్తిచేసి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపిని ఈ నియోజకవర్గంలో శక్తివంతంగాలని దశ దశ నిర్దేశించడం జరిగింది. సరాల శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, వెంకటేష్ వద్దిపాటి జిల్లా అధికార ప్రతినిధి, శ్రీను తిప్పలూరి కో కన్వీనర్, సిఎస్ పురం మండల అధ్యక్షులు ఇల్లా వెంకట సత్యం, హరికృష్ణ పగడాల కనిగిరి నగర అధ్యక్షులు, పిసి పల్లి మండల అధ్య క్షుడు దగుమాటి బలరాం రెడ్డి, వెలిగండ్ల మండల అధ్యక్షులు ఎం వెంకటరమణ, రాంప్రసాద్ మండల మీడియా ప్రతినిధి, మురళి ధూళిపాళ్ళ కనిగిరి కార్యదర్శి, బీజేపీ సీఎస్‌పురం మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, మోర్చా కిసాన్ నాయకులు తికరం లక్ష్మీనారా యణ, వెలిగండ్ల బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాజేంద్ర, అన్ని మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల ద్వారా కందులు కొనుగోలు

- దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు
- ప్రభుత్వ కనీసం మద్దతు ధర ఒక కింటాకు రూ 7వేలు
- మండల వ్యవసాయ అధికారి జి. వెంకటస్వామి

విశాలాంధ్ర-పీసీపల్లి : ఖరీఫ్ 2023 సీజన్లో రైతు సోదరులు సాగుచేసి పండించిన కందులను పొలం దగ్గరే దిగుబడి నాణ్యతను పరిశీలించి మీ గ్రామాలలో ఉన్న మండలంలోని 13 రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వ కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయటం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి జి. వెంకటస్వామి అన్నారు. రైతుల వద్ద కందులు కొనుగోలు చేసిన వారంలోపు మద్దతు ధరను నేరుగా రైతన్నల బ్యాంకు ఖాతాలోనికి జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఒక క్వింటాకు కనీసం మద్దతు ధర 7వేల రూపాయలకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వం రైతన్నలకు అదనపు సౌకర్యాలతో ప్రయోజనాలను చేకూర్చే విధంగా గోనె సంచులను హమాలి కూలీలను ప్రభుత్వమే ఉచితంగా బరాయిస్తుందని ఒకవేళ రైతు సోదరులు తమ దగ్గర ఉన్న గోనె సంచులలో కందులను నింపినప్పటినుండి కుట్టడం సంచులను వాహనాలలో లోడ్ చేయటం అయ్యే ఖర్చులను రైతు సోదరులు ముందుగా పెట్టుకుంటే ఒక సంచికి రూ. 03.39 పైసలు హమాలీ చార్జీలు ఒక్క కింటాకు రూ 22 రూపాయలు చార్జీలతో రైతన్నల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఏసీఎస్ అధికారులు పాచ్చా హుస్సేన్ శ్రీనాథ్ ఏఈఓ పుల్లయ్య ఆర్బికే సిబ్బంది విపిఏ బి చైర్మన్ ఎన్ వెంకట రెడ్డి రైతులు పాల్గొన్నారు.

ట్రై సైకిల్ పంపిణి చేసిన ఏఎంసీ చైర్మన్



విశాలాంధ్ర-దర్శి : దర్శి నగర పంచాయతీ పరిధిలోని సాయి నగర్ చెందిన వికలాంగుడికి దర్శి ఎంసీ చైర్మన్ షకీల ఆమిన్ బాషా బుధవారం పంపిణీ చేశారు. ఎంసి దరిశి పరిధిలోని ఐదు మండలాలు చెందిన పేద వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ చేయనున్నట్లు షకీలా అమీన్ భాష తెలిపారు. శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ఆదేశాల మేరకు పంపిణీ చేసినట్లు చెప్పారు.

ప్రాణం ఖరీదు లక్ష రూపాయలు

- కట్టుకున్న భార్య చంపిన వైనం
- నెల తరువాత రీ పోస్టుమార్టం నిర్వహించిన వైనం

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు మండలంలోని అలవల పాడు గ్రామానికి చెందిన చిన్న కత్తి రామ చంద్రయ్య (42) బ్రతుకు తెరువు నిమిత్తం వారి స్వగ్రామం అలవలపాడు నుండి గుంటూరులో లక్ష్మీ నగర్‌లో నివాసం ఉంటూ కూలి నాలి పనులు చేసుకుంటూ భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుని సాక్కుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో రామ చంద్రయ్య భార్య వెంకట రమణ గుంటూరులోనే కొత్త కాలనీ సంబంధించిన రమేష్ అలియాస్ చిన్న అనే వ్యక్తితో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నారు. ఈ విషయం భర్త రామచంద్రయ్యకు తెలియడంతో వారు సాగించే అక్రమ సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని ఏలాగైన తన భర్తను హత్యచేసేందుకు తన ప్రియుడు చిన్నాతో వ్యూహం పన్నారు. ప్రియుడు రమేష్ అలియాస్ చిన్నాకు తెలిసిన గుంటూరులోని చిన్ను శ్యామ్ విషయం మొత్తం తెలియపరచి రామ చంద్రయ్యను చంపేందుకు లక్ష రూపాయలు సుపారి కుదుర్చుకున్నారు. ఈ క్రమంలో నవంబర్ నెల 27 తారీఖు రాత్రి రామ చంద్రయ్య ఇంటికి పై ముగ్గురు చేరుకొని వెంకటరమణ ప్రియుడు రమేష్ చిన్న కాళ్ళను బంధించగా శ్యాము కడుపుపై కూర్చొని టవలతో గొంతు కోసి బిగించి చంపేశారు. మృతుని భార్య వెంకటరమణ నా భర్త ఉరి వేసుకొని చనిపోయాడని చిత్రీకరించింది. గుంటూరులో బ్యాంకులో రమేష్ అలియాస్ చిన్న తాకట్టు పెట్టి 99 వేల రూపాయలు తీసుకొని అందులో చిన్నుకు, శ్యాంకు 60000 రూపాయలు ఇచ్చారు. మిగిలిన 40000 వెంటనే ఇస్తానని ఎంతకీయకపోవడంతో శ్యాము చిన్ను రమేష్ అలియాస్ చిన్న అడుగుతుండగా ఆ నోట ఈ నోట పడి గుంటూరు నగర పాలెంలో ఉన్న పోలీసు వారికి విషయం తెలిసింది. మృతుడు నివసించే ఏరియా వీఆర్వో పెద్దింటి శ్రీను ద్వారా ఫిర్యాదు అందుకుని నగరం పాలెం పోలీసులు ఈనెల 16న కేసు 426/2023గా మర్డర్ కేసుగా నమోదు చేసి ముద్దాయిలు శ్యాము చిన్ను చిన్న అరెస్టు చేసి కోర్టుకు పంపారు. మృతుడి భార్య వెంకట రమణ ఈ నెల 22న అరెస్టు చేసి కోర్టుకు పంపారు. కేసు విషయమై బుధవారం గుంటూరు నగర పాలెం మల్లికార్జున ఆదేశానుసారం ఎస్సై రవీంద్ర నాయక్ మృతుని స్వగ్రామును వచ్చి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని బయటికి తీసి గుంటూరు జీజీహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రమోద్ కుమార్ పోస్టుమార్టం నిర్వహించి పూడ్చి పెట్టారు.

మిరప పంటలో సేంద్రీయ ఎరువులు పిచికారి చేయాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : మిరప పంటలో అధిక శాతం సేంద్రియ ఎరువులను పిచికారి చేయడం వలన బొబ్బర తెగులు నివారించవచ్చని యర్రగొండపాలెం ఉద్యానవన శాఖ అధికారి పి. ఆదిరెడ్డి అన్నారు. బుధవారం యర్రగొండపాలెం, పుల్లలు చెరువు మండలంలోని యంద్రపల్లి గ్రామంలోని మిరప తోటలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం మిరప తోటలో ఎక్కువగా బొబ్బర ముడత కుచ్చు వస్తున్నాయని రైతులు వివరించారు. ప్రస్తుతం మిరప తోటల్లో తామర పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని తెలిపారు. రైతులు భాస్వరం ఉండే ఎరువులను వేయడం ఆపాలని కేవలం నత్రజని మరియు పొటాషియం మాత్రమే తక్కువ మోతాదులో నాలుగైదు దఫాలుగా వేసుకోవాలని సూచించారు. బూడిద తెగులు కూడా ఎక్కువగా కనిపిస్తుందని దాని నివారణకు ఇండెక్స్ లేదా ఆక్రోబాట్ లేదా కాంటాఫ్ లేదా లూనా వంటి మందులను మార్చి మార్చి వాడుకోవాలని తెలిపారు.

ఆర్ఎంపీ వైద్యురాలు రాజమణి మృతి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పొదిలి పట్టణంలోని పుల్లర్ పేటలో ఆర్.ఎం.పి వైద్యురాలు జీకే 9 రిపోర్టర్ కిషోర్ కుమార్ మాతృ మూర్తి గౌడ్ పేరు రాజమణి మంగళవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. మంగళ వారం రాత్రి గుండె పోటు రావటంతో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. రాజమణి మృతి పట్ల పొదిలి మండల ఆర్ఎంపీ డాక్టర్ల అసోసియేషన్ సభ్యులు కేఎల్ నారాయణ భాస్కరరావు ఇమాంస ఆనందరావు ఐ నారాయణ హనుమంతరావు నాగేశ్వరరావు పలువురు నాయకులు అధికారులు నివాళులర్పించారు.

అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు

విశాలాంధ్ర-పామూరు : స్థానిక అయ్యప్ప స్వామి దేవస్థానంలో బుధవారం మాల ధారణ స్వాములకు కనిగిరి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం భిక్ష ఏర్పాటు చేశారు. ఉగ్ర నరసింహ రెడ్డి ప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మన్నం రమణయ్య, ఉప్పలపాటి హరిబాబు ఇర్రి కోటిరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన ఏపీటీజీ నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు : గత 15 రోజుల నుంచి సమ్మె చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పనిచేసే ఎంఐఎస్ కోఆర్డినేటర్లు సి ఆర్టీలు న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ నాయకులు కోరారు. ఒంగోలులో దీక్షలు చేస్తున్న ఉద్యోగులకు ఏపీటీజీ నాయకులు సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఓగిరాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ సిహెచ్ వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్థిక కార్యదర్శి కే. రమేష్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే. వెంకట్రావు, పాల్గొన్నారు.

పలు ప్రాజెక్టుల పురోగతిపై తిరుపతి పట్టణంలో పరిశీలన

మాట్లాడుతున్న ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : అధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా పార్లమెంటరీ ఎస్టిమేట్స్ కమిటీ సభ్యులు, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి సదరు కమిటీ సభ్యులతో కలసి బుధవారం తిరుపతిలో తాజ్ హోటల్‌లో మొదటగా పర్యాటక మంత్రిత్వ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొని "తీర్థయాత్రల నవీకరణ మరియు ఆధ్యాత్మిక కృషి" పై ప్రస్తుత పథకాల పనితీరుపై అనధికార చర్చలు జరిపి సదరు రెండు అంశాలను అభివృద్ధికి కావలసిన సదుపాయాలు కల్పనకు మరియు నిధులు మంజూరుకు కేంద్ర మంత్రిత్వ శాఖకు శిఫార్సు చేస్తామని మాగుంట శ్రీనివాసులురెడ్డి మరియు కమిటీ సభ్యులు తెలియజేశారు. తదుపరి కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ అధికారులతో సమావేశమై భారత వ్యవసాయ పరిశోధన కౌన్సిల్, తిరుపతి కృషి విజ్ఞాన్ కేంద్రం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో జరిగిన రెండవ సమీక్షా సమావేశంలో పాల్గొని "భారత వ్యవసాయ పరిశోధన కౌన్సిల్" (ఇకార్) మరియు "కేంద్ర వ్యవసాయ విశ్వ విద్యాలయల" పనితీరుపై చర్చలు జరిపి సదరు రెంటి అభివృద్ధికి కూడా కావలసిన సదుపాయాలు కల్పనకు మరియు నిధులు మంజూరుకు సదరు కేంద్ర మంత్రిత్వ శాఖలకు శిఫార్సు చేస్తామని మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరియు కమిటీ సభ్యులు తెలియజేశారు.

ఎమ్మెల్యే ఇల్లు ముట్టడించిన అంగన్వాడీ కార్యకర్తలు

విశాలాంధ్ర-కురిచేడు : న్యాయపరమైన తమ సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడి కార్యకర్తలు దరిశి ఐసీడీఎస్ సీడీపీఓ ఆఫీసు కార్యాలయం ముందు నిరవధిక సమ్మె బాట పట్టిన విషయము తెలిసిందే. మంగళవారం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డితో చర్చలు విఫలమైన నేపథ్యంలో బుధవారం సమ్మె 16వ రోజైన స్థానిక ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ఇంటిని అంగన్వాడీలు ముట్టడించారు. ఆ సమయంలో ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాలు లేకపోవడంతో వారి ప్రతినిధి రాష్ట్ర మత్స్యకారుల సంఘం సలహా అధ్యక్షులు మరియు జిల్లా సాంస్కృతిక విభాగపు అధ్యక్షులు షేక్ సైదా అంగనవాడిలకు సర్దిచెప్పి వారిని శాంతింపజేసి వారి వద్ద నుండి అంగన్వాడీల కోరికల మెమొండరాండం స్వీకరించి ఈ సందర్భంగా అంగన్వాడీలతో సైదా మాట్లాడుతూ మీరు ఇచ్చిన వినత పత్రమును ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌కి అందజేసి వారి ద్వారా ప్రభుత్వానికి అందించే విధంగా చేసి మీ న్యాయమైన కోరికలు పరిష్కార మార్గానికి స్థానిక ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వానికి తెలియ పరసి మీకు అన్ని విధాలా న్యాయం జరిగే లాగా చూస్తానని హామీ ఇచ్చి శాంతింపజేసి పంపించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అంగన్వాడీలు పాల్గొన్నారు.

పదవులన్నీ యాదవులకేనా మిగిలిన వారు పనికిరారా

ఎమ్మెల్యే బుర్ర తీరుపై వైసీపీ నాయకుడు ముత్యాల నారాయణరెడ్డి అభ్యంతరం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : పదవులన్నీ యాదవులకేనా మిగిలిన సామాజిక వర్గాల వారు వైసీపీకి అవసరం లేదా అంటూ వైసీపీ మండల నాయకుడు ముత్యాల నారాయణరెడ్డి ప్రశ్నించాడు. వైసీపీ నాయకుడు ముత్యాల నారాయణ రెడ్డి, అయ్యలూరివారిపల్లి సర్పంచ్ భారతి నారాయణరెడ్డిలు బుధవారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. జనరల్ కేటగిరిలో ఉన్న ఎంపీపీ పదవిని యాదవులకు కేటాయించి టిడిపి నుంచి వైసీపీలో చేరిన మూడమంచు వెంకటేశ్వర్లు (యాదవ్)కు ఇచ్చారు. జడ్పీటీసి మేకల శ్రీనివాసులు (యాదవ్), వైసిపి మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య (యాదవ్), మండల యూత్ అధ్యక్షుడు బోర్రజు రమణయ్య (యాదవ్), మండల మహిళా అధ్యక్షురాలు కుర్రా జయమ్మ (యాదవ్), సింగిల్ విండో అధ్యక్షుడు పెరుగు సుబ్బరామయ్య (యాదవ్), వైఎస్ఆర్ టియుసి జిల్లా అధ్యక్షుడు మేకల బాలు (యాదవ్) ఇలా మండలంలోని పదవులన్నీ యాదవులకే కేటాయించారు. ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ వ్యవహారం వల్ల పార్టీకి తీవ్ర నష్టం చేకూరుతుందన్నారు. అధిష్టానం చొరవ తీసుకుని పార్టీ కోసం పని చేస్తున్న వారికి తగిన గుర్తింపు ఇవ్వకపోతే రాబోయే ఎలక్షన్స్‌లో పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మెగాస్టార్ చిరంజీవి సూపర్ హిట్ యాక్షన్ డ్రామా ఇంద్ర, 8 ఏళ్ల తర్వాత మళ్లీ మీ జీ సినిమాలులో!

విశాలాంధ్ర - ఒంగోలు: సరికొత్త సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ సినిమాలు మెగా బ్లాక్బస్టర్ మూవీ 'ఇంద్ర'తో ఈ ఏడాదిని ఘనంగా ముగించేందుకు సిద్ధమైందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి, సోనాలీ బింద్రేజంటగా నటించిన యాక్షన్ ఎంటర్ టైనర్ ఇంద్ర, ఎనిమిదేళ్ల తర్వాత మరోసారి బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు జీ సినిమాలు వేదికగా ఇంద్ర సినిమా ప్రసారం కానుందన్నారు. ఈ చిత్రం సమాజంలో లోతుగా పాతుకుపోయిన శత్రుత్వాన్ని అంతం చేసేందుకు ఇంద్ర సేనా రెడ్డి చేసిన ప్రయత్నాన్ని చక్కగా చూపిస్తుం దన్నారు. క్షమాగుణం, సయోధ్య, న్యాయం యొక్క ఇతివృ త్తాలే ప్రధాన కథాంశంగా ఈ చిత్రం రూపొందిం దన్నారు. ఈ సినిమా మూడు నంది అవార్డులను గెలుచుకు ందనీ, ఉత్తమ నటుడి విభాగంలో చిరంజీవి ప్రశంసలు అందుకున్నారు.

భక్తిశ్రద్ధలతో గంధ మహోత్సవం

విశాలాంధ్ర-పామూరు : స్థానిక ఆకులు వీధిలోని దర్వాజా గల్లీలో శ్రీ హజరత్ మహబూబ్ సుభాని స్వామి 48వ గంధం మహోత్సవం మంగళవారం రాత్రి వైభవంగా జరిగింది. గంధమోత్సవములు హిందూ ముస్లింలు పాల్గొని ప్రార్ధనలు చేశారు. గంధమహోత్సవాన్ని పురస్కరించుకొని దర్గాను రంగురంగుల విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించారు. స్వామివారి గంధాన్ని మాజీ సర్పంచ్ ఉప్పలపాటి ఆంజనేయులు ఇంటి నుంచి కుమారులు సుభాని, సునీల్ తీసుకురాగా స్వామి జెండాను మేళతాళాలతో పకీర్ల గానా బజానాలతో గ్రామ ఉత్సవం నిర్వహించారు. అనంతరం గంధాన్ని భక్తులకు పంచిపెట్టారు. టీడీపీ నాయకులు బొల్లా నరసింహారావు చౌదరి, ఉప్పలపాటి హరిబాబు, ఇర్రి కోటిరెడ్డి, దేవరపు మాల్యాద్రి, పువ్వాడి రామారావు, డోలా శేషాద్రి, షేక్ కాజా రబ్బుల్లా తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

పట్టణ బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని రాచర్ల గేట్‌లో బుధవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి ప్రారంభించారు. సమావేశంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా పార్లమెంటు సమన్వయ కర్త సెగ్గం శ్రీనివాసులు, అధికార ప్రతినిధి డాక్టర్ జీవీ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి ఎంవి రమణ పాల్గొన్నారు. అనంతరం నూతన కార్య వర్గం నియామకం పూర్తి చేయడం జరిగింది. ఈ సమావేశంలో హాజరైన కార్యకర్తలకు, ప్రజలకు కేంద్ర పథకాల గురించి వివరించడం జరిగింది.

పెరిగిన నేరాలు

- బయటపడ్డ అక్రమ భూదందాలు, రిజిస్ట్రేషన్లు
- తగ్గని రోడ్డు ప్రమాదాలు
- గణనీయంగా పెరిగిన మందుబాబుల కేసులు
- చిన్నారుల మిస్సింగ్ కేసులను గంటల వ్యవధిలోనే చేధించిన జిల్లా పోలీసులు
- ప్రకాశం పోలీసు క్రైమ్ బులెటిన్ - 2023 విడుదల చేసిన జిల్లా ఎస్పీ మల్లికగర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు : గత ఏడాదితో పోల్చుకుంటే ఈ సంవత్సరం జిల్లాలో నేరాల సంఖ్య గణనీయంగా పెరిగాయి. జిల్లా నేర ప్రవృత్తిపై జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ వార్షిక బులిటెన్ - 2023 ను విడుదల చేశారు. బులిటెన్లో నేరాల సంఖ్య ఈ విధంగా ఉన్నాయి.గత సంవత్సరం జిల్లా వ్యాప్తంగా వివిధ సెక్షన్లలో మొత్తం 3660 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 4136 కేసులు నమోదయ్యాయి. దాదాపుగా 13 శాతం నేరాలు జిల్లాలో పెరిగాయి. వీటిలో అధికంగా ఆర్థిక నేరాలు, చీటింగ్ లు, కిడ్నాప్ లు ఉన్నాయి. ప్రధానంగా ఈ ఏడాది జిల్లా కేంద్రం కేంద్రంగా నకీలీ స్టాంప్‌ల కుంభ కోణం, భూకబ్జాలు, భూదం దాలు బయట పడి రాష్ట్రంతో పాటుగా ఇతర రాష్ట్రాలతో పాటుగా ఇతర దేశాలల&ఓ ఉన్న తెలుగువారు సైతం ఒంగోలు వైపు చూసేలా చేశాయి. వేలకొట్ల భూములు అన్యాక్రాంతమయ్యాయి. చేతులు మారాయి. బడుగు జీవులు, విదేశా లలో ఉండే ఎన్ఆర్ఐల భూములే లక్ష్యంగా ఈ ఆక్రమాలు జరిగాయి. మీడియా రోజుకొక కథనాన్ని ప్రచురిస్తున్న నేపథ్యంలో తప్పని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం సిట్ ని ఏర్పాటు చేసింది. అప్పటి నుండినేటి వరకు బాధితులు సిట్‌కు తమ బాధులు చెప్పుకుంటూ ఫిర్యాదుల పరంపర కొనసాగుతూనే ఉంది. అలాగే దొంగతనాలు సంబంధించి జిల్లాలో 25 కేసులు నమోదు కాగా వాటిలో 21 కేసులను పోలీసులు చేదించారు. రూ. రెండు కోట్ల 57 లక్షల 60 వేల 400 రూపాయల విలువైన బంగారు వెండి, ఆభరణాలతో పాటు నగదు దొంగిలించబడక వాటిలో నుండి రూ. ఒక కోటి 94 లక్షల 72 వేల 775 రూపాయల బంగారు వెండి నగలతో పాటు నగదు పోలీసులు రికవరీ చేశారు. 1014 మంది రౌడీలు ఉండగా వారిలో 876 మందిపై రౌడీ షీట్స్ ఓపెన్ చేశారు. వారిలో ఏ కేటగిరిలో 114 మంది రౌడీలు ఉండగా 97 మందిపై రౌడీషీట్లు ఓపెన్ చేశారు. అలాగే బి కేటగిల్లో 216 మంది రౌడీలు ఉండగా 1508 మందిపై రౌడీషీట్లు ఓపెన్ చేశారు. సి కేటగిరిలో 684 మంది రౌడీలు ఉండగా వాటిలో 594 మందిపై రౌడీషీట్లు ఓపెన్ చేశారు. గత రెండు సంవత్సరాలతో పోల్చుకుంటే ఈ ఏడాది రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గింది. 2021లో 423 రోడ్డు ప్రమాదాలు జరగకగా 2022లో 376, 2023లో కేవలం 354 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ రోడ్డు ప్రమాదంలో ఈ ఏడాది 395 మంది మృతి చెందగా 994 మంది క్షతగాత్రులు అయ్యారు. గత రెండు సంవత్సరాల కంటే ఈ ఏడాది బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగే వారి కేసులు గణనీయంగా పెరిగాయి. 2021లో 4781 మందిపై కేసులు నమోదు చేస్తే 2022లో 10942 మందిపై కేసు నమోదు చేశారు. అలాగే ఈ ఏడాది20841 మందిపై కేసులు నమోదయ్యాయి. లోక్ అదాలకు ద్వారా గత రెండు సంవత్సరాలు కంటే ఈ ఏడాది ఎక్కువగా కేసులు పరిష్కారం జరిగాయి. 2021లో 12,48 కేసులు లో కథలకు ద్వారా పరిష్కరించగా 2022లో 21 వేల 793 కేసులు పరిష్కరించబడ్డాయి. అలాగే ఈ ఏడాది 358 కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించారు. అలాగే జిల్లాలో 2022లో 25 కిడ్నాప్ కేసులు నమోదు కాగా ఈ ఏడాది 31 కేసులు నమోదయ్యాయి. ఏది ఏమైనా టెక్నాలజీని ఉపయోగించుకొని కేసులు త్వరత గతిగా ఛేదించడంలో ప్రకాశం జిల్లా ముందంజలో ఉందని ఎస్పీ తెలిపారు.

16వ రోజుకు చేరిన అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద అంగన్వాడి వర్కర్స్ రాష్ట్రవ్యాప్తంగా 16వ రోజు నిరవధిక సమ్మె కొనసాగింపుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరామ్మ మాట్లాడుతూ గత 16 రోజుల నుండి అంగన్వాడి వర్కర్స్ మహిళలు రోడ్ల మీదకు వచ్చి ఆకలి మంటలు తోటి వేతనాలు పెంచాలని, నిరవధిక సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఐదు దఫాలుగా చర్చలు జరిపి, అంగన్వాడీని వర్కర్స్ అవమానపరిచే, కించపరిచే పద్ధతిలో చర్చలు సఫలం చేస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చర్చిలో సఫలం చేసి బయటకి అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాం 10 డిమాండ్ పరిష్కరించావు అన్ని పరిష్కారం చేసేవని కాకమ్మ కథలు చెబుతూ, అంగన్వాడి వర్కర్స్ మహిళని మోసం చేసే పద్ధతిలో మంత్రివర్గం చర్చలు జరుపుతున్నారు ఈ విధానాన్ని మార్చుకోవాలని హెచ్చరిం చారు. గత ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం కన్నా అదనంగా వెయ్యి రూపాయలు వేతనం ఇస్తాము మన ప్రభుత్వం అధికారంలోకి రావడంతోటే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అది నమ్మి రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది అంగన్వాడి మహిళలు ఓట్లు వేసి గెలిపించి అధికారాన్ని ఇస్తే ఈరోజు అంగన్వాడి వర్కర్స్ రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది మహిళలు రోడ్లమీదకి వస్తుంటే ఉద్యమాన్ని కించపరిచే పద్ధతిలో మాట్లాడుతు న్నారు. సమస్యను పరిష్కరించకుండా మహిళల్ని చులకన భాగంగా మాట్లాడటం సరైనది కాదని అన్నారు. ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నా అనంతరం కలెక్టరేట్, అంబేద్కర్ విగ్రహం, చర్చి సెంటర్, మున్సిపల్ కార్యాలయం, శివాలయం, గ్రంధాలయం, కోర్ట్ సెంటర్ మీదుగా అంగన్వాడి వర్కర్స్ ఒంగోలు మాజీ మంత్రులు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి నివాసానికి, ర్యాలి నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటి ఎదుట నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. అక్కడికి చేరుకున్న అంగన్వాడి కార్యకర్తలు న్యాయమైన డిమాండ్లు ముఖ్య మంత్రులు దృష్టికి తీసుకెళ్లాలని నినాదాలు తెలిపారు. తర్వాత బాలినేని శ్రీనివాసరెడ్డి పి.ఎ కృష్ణారెడ్డి వినతి పత్రం ఇచ్చి, శ్రీనివాసరెడ్డి శాసనసభ్యులు ఫోన్లో సమాచారం చెప్పి మా డిమాండ్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని యూనియన్ నాయకులు మాట్లాడారు. సీఐటీయూ నగర కార్యదర్శి తంగిరాల, మహేష్ నగర నగర ఉపాధ్యక్షులు దామా శ్రీనివాసులు, జి.రమేష్, యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, యూనియన్ నాయకులు కెవి సుబ్బమ్మ పి ప్రశాంతి, సీహెచ్ జ్యోతి, కే శ్రీదేవి, సంధ్యారాణి, కె.శ్రీ జయ శ్రీ నాగేంద్రం, కృష్ణవేణి మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

చలి చంపుతోంది

- క్రమక్రమంగా తగ్గుతున్న ఉష్ణోగ్రతలు
- హృద్రోగులు, అస్తమా బాధితులు జరభద్రం
- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు
- పుంజుకుంటున్న స్వెట్టర్ల వ్యాపారం

విశాలాంధ్ర-పీసిపల్లి : వాతావరణంలో మార్పులు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. పగలు కాస్త ఎండగా ఉంటున్నా రాత్రి అయితే చాలు ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. డిసెంబర్ మూడవ వారం నుంచే చలిగాలులు అధికంగా ప్రారంభమయ్యాయి. దీంతో వృద్ధులు, పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయంత్రం వేకువజామున కురుస్తున్న మంచుతో ప్రస్తుత పంటలకు నష్టమని వ్యవసాయ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. అంతేకాకుండా గుండె జబ్బులతో బాధపడేవారు ఆస్తమా బాధితులు మందులను సిద్ధంగా ఉంచుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

వెంటాడుతున్న చల్లని వాతావరణం :- ఈ మధ్యకాలంలో మించౌంగ్ తుఫాన్ కారణంగా వర్షాలతో వాతావరణం చిత్తడిగా ఉంది. మూడు నాలుగు రోజుల పాటు సూర్యుడు అడ్రస్ లేకపోవడంతో చల్లగాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేశాయి. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా విపరీతంగా చల్లని గాలులు వీస్తున్నాయి రుతుపవనాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రత అధికంగా తగ్గుతున్నాయి.

ఉదయం 10 గంటలైనా జాడలేని సూర్యుడు :- వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో ఉదయం 10:00 అయినా సూర్యుడి దర్శనం ఇవ్వడంలేదు ఆకాశంలో మబ్బులు కుమ్ముతూ ఉండగా మంచు మధ్యలో నుండి 10 గంటలు దాటిన తర్వాత సూర్యుడు పూర్తిగా దర్శనమిస్తున్నాడు. సాయంత్రం ఐదు గంటలు కాకముందే మాయమైపోతున్నాడు. దీంతో పగటికాలం తగ్గిపోయింది సాయంత్రం అయితే చలిగాలులు ఎక్కువగా వీస్తున్నాయి తగ్గుతున్న ఉష్ణోగ్రతలకు పిల్లలు, వృద్ధులు గజగజ వనకాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పుంజుకుంటున్న స్వెట్టర్ల వ్యాపారం :- వాతావరణంలో మార్పులు రావడంతో ప్రజలు ధరించే దుస్తులకు భారీ డిమాండ్ ఏర్పడింది. చలి నుండి రక్షణ పొందేందుకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక దుస్తులు ఉపయోగించ దానికి ఇష్టపడుతుంటారు. ఈ నేపథ్యంలో స్వెట్టర్లు,రగ్గులు, దుప్పట్ల వ్యాపారం పుంజుకుంటుంది. మార్కెట్లో చలిని తట్టుకునే విధంగా రూపొందించిన కోట్లు సిద్ధంగా ఉన్నాయి ఇప్పటికే బీరువా అడుగు అరల్లో దాచిన చలి కోట్లు బయటకు తీసి ప్రజలు ఉపయోగిస్తున్నారు. చిన్నారులు యువత ఇష్టపడే కొత్త వింటర్ కలెక్షన్లతో దుకాణాలు సరికొత్త సరుకులతో నిండి పోయాయి. ధరలు కాస్త అటు ఇటుగా ఉన్నా చలి నుండి రక్షణ పొందడానికి వేడి దుస్తులు ధరించడం తప్పటంలేదు.

వ్యాయామం తప్పనిసరి :- చలికాలంలో ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయామం తప్పని సరని నిపుణులు సూచిసున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో రోజూ చేసే వ్యాయామానికి అదనంగా షటిల్, బ్యాడ్మింటన్, వాలీబాల్ ఆడినట్లయితే ఫిట్నెస్ కాపాడుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. సాధారణంగా వాతావరణం చల్లగా ఉన్నప్పుడు అంతగా దాహం వేయదు అలా అని మనం సరిపోని నీరు తీసుకోకుంటే శరీరం డీహైడ్రేట్ అయ్యే ప్రమాదం ఉంది కాబట్టి పరిశుభ్రమైన నీటిని తగినంత తీసుకోవడం మంచిది. వ్యాయామం ఒకటే సరైన మార్గం లేకపోతే గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు ఆయాసంతో ఇబ్బంది పడేవారు తగినన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-తర్లుపాడు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాల్లో భాగంగా రెండవ రోజువాలీబాల్ పోటీలను ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి పాల్గొని వాలీబాల్ ఆటల పోటీలకు రిబ్బన్ కటింగ్ చేసి ఆటను ప్రారంభించారు. విద్యార్థి దశ నుండి పాఠశాలలో ప్రవేశపెట్టిన క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల, విద్యార్థులలో మంచి చైతన్యం, చురుకు దనం, ఆసక్తి, పట్టుదల, పోటీ తత్వం, శారీరధారుఢ్యం లాంటి సత్లక్షణాలు భవిష్యత్తుకు ఉపయోగపడతాయన్నారు. ఎంపీడీవో ఎస్ నరసింహులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం సుధాకర్, గ్రామ సర్పంచ్ పల్లె పోగువరాలు, గ్రామ వైస్ ప్రెసిడెంట్ వెన్న మంద కొండారెడ్డి, పి.ఎబినేజర్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం క్రింద నమోదైన కేసులలో దర్యాప్తును మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం ఆయన అధ్యక్షతన ప్రకాశం భవనంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. గత సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన సమస్యలు, వాటిపై తీసుకున్న చర్యలను అధికారులు కలెక్టరుకు వివరించారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టం యొక్క స్ఫూర్తి దెబ్బతినకుండా వాస్తవ కేసులలో బాధితులందరికీ కచ్చితంగా సత్వర న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందన్నారు. 2021, 2022, 2023 సంవత్సరాలలో నమోదైన కేసులు, వాటి దర్యాప్తు తీరు, బాధితులకు అందిన పరిహారంపై కలెక్టర్ ఈ సందర్భంగా ఆరా తీశారు. కాగా ఈ మూడేళ్లలో 341 కేసులు నమోదు చేశామని, 158 కేసులను పరిష్కరించామని (డిస్పోజ్) పోలీసు అధికారులు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పెండింగ్ కేసుల దర్యాప్తును కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది ఆగష్టు నుంచి నవంబరు వరకు నాలుగు నెలల కాలంలో 244 మంది బాధితులకు రూ.1,74,50,000ల పరిహా రాన్ని అందించినట్లు అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్కు తెలిపారు. కమిటీ సభ్యులు పి. లక్ష్మయ్య, బి.రమణమ్మ, జయరాజ్ మాట్లాడుతూ శింగరాయ కొండలో ఎస్.సి., ఎస్.టి.ల శ్మశాన స్థలాన్ని ఇతరులు కబ్జా చేస్తున్నారని, కొత్తపట్నం మండలంలో రికార్డుల ప్రకారం బాట లేకపోయినా ఈ సామాజిక వర్గాల వారి పొలాలలో నుంచి అగ్రవర్ణాల వారు దౌర్జన్యంగా నడుస్తున్నారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దళిత, గిరిజనుల భూములు, శ్మశానాలు ఆక్రమణలకు గురికాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జరుగుమల్లిలోని కె.జి.బి.వి.లో వివిధ కార్యక్రమాల నిర్వహణ పేరుతో అందులో చదువుతున్న బాలికల నుంచి వార్డెన్ మరియు ప్రిన్సిపాల్ వెయ్యి రూపాయల చొప్పున వసూలు చేస్తున్నట్లు విద్యార్థులు వాపోతున్నారని సభ్యులు కలెక్టరుకు చెప్పారు. పంచాయతీ రాజ్ ఎస్.ఈ. కొండయ్య, ఆర్ అండ్ బి ఎస్.ఈ. దేవానందం, ఒంగోలు, కనిగిరి ఆర్.డి.ఓ.లు విశ్వేశ్వరరావు, జాన్ ఇర్విన్, పోలీసు డి.ఎస్.పి.లు నారాయణ స్వామి-రెడ్డి (ఒంగోలు), అశోక్ వర్ధన్ (దర్శి), వీరరాఘవ రెడ్డి(మార్కా పురం), (ట్రాఫిక్ డి.ఎస్.పి.), తహశీల్దార్లు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా ఏఐటియుసి నాయకులు షేక్ ఖాసిం, సిఐటియు నాయకులు బాలనాగయ్యలు డిమాండ్ చేశారు. గత కొద్దిరోజులుగా అంగన్వాడీలు చేస్తున్న నిరసన కార్యక్రమం పురవీధుల్లో 10 నినాదాలు చేసుకుంటూ స్థానిక ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి ఇంటి వద్ద నిరసన తెలియజేశారు. తమ వేతనం 11,500 నుండి 26,000 పెంచాలని, పిఎఫ్ ఈఎస్ఐ లతోపాటు ఇళ్ల స్థలాలు కూడా మంజూరు చేయాలని నినాదాలు చేశారు.

శివ మాలధారుల ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జెడ్పీ ఛైర్మన్ వెంకాయమ్మ

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషారాణి భర్త మురళీ తదితరులు ఎంపీపీ బొరిగొర్ల ఉషారాణి భర్త మురళీ తదితరులు శివ మాలధారణ ముగించి ఇరుముడితో బయల్దేరుతున్న వారికి జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆమె ఎంపీపీ ఉషామురళీ, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డితో కలిసి పాల్గొన్నారు. కాలి నడకన వెళ్తున్న స్వాములను ప్రయాణం క్షేమంగా జరిగి స్వామి దర్శనంతో దీవెనలు పొందాలంటూ ఆకాంక్షించారు. అనంతరం ఆశ్రమంలో కాశినాయన, వీరబ్రహ్మేంద్రస్వామి వారికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉషామురళీ, సర్పంచ్ కొంగలేటి గ్రేస్ దేవానంద్, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, కాలూరి రమణయ్య, తమ్మనేని సుబ్బారెడ్డి, నూనె వెంకటరెడ్డి, షేక్.గఫార్, గొంగటి పోలిరెడ్డి, ఎగ్గోని క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ నిధులు నీళ్ళపాలు.. అంగన్‌వాడీలు వీధిపాలు

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో సాగునీటిప్రాజెక్టుల నిర్వహ ణను గాలికి వదిలేసి ఇరిగేషన్ నిధులను నీళ్లపాలు చేశారని... అదే విధంగా రెండు వారాలకుపైగా సమ్మెలో ఉన్న అంగన్‌వాడీలను పట్టించుకోకుండా వాళ్లను వీధి పాలు చేశారని సీపీఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. బుధవారం ఉదయం ఆయన పార్టీజిల్లా నేతలతో కలిసి ఇటీవల గేట్లు కొట్టుకుపోయిన గుండ్లకమ్మ ప్రాజెక్టును సందర్శించారు. దెబ్బతిన్నగేట్లను పరిశీలించారు. అనంతరం ఒంగోలులోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోమాట్లాడారు. ఏడాది క్రితం గుండ్లకమ్మ గేటు ఒకటి కొట్టుకుపోతే దాన్ని పూర్తిగామరమ్మతులుచేయలేదని.. ఇటీవల మరో గేటు కూడా కొట్టుకుపోయి రైతులకు తీవ్రనష్టం జరిగింద న్నారు. ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఇలా జరుగుతున్నాయన్నారు. ఇది ప్రభుత్వ అసమర్ధతేనన్నారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ కూడా దెబ్బతిన్నదన్నారు. కాపర్‌డ్యాం రంధ్రాలు పడిందన్నారు. వేలకోట ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారన్నారు. గుండ్లకమ్మగేట్లు తుప్పుతినిపోయాయని, తన్నితే ఊడి పోయేలా ఉన్నాయన్నారు. ప్రాజెక్టు కట్టాక కనీసం గీజు, తారుకూడా వాటికి పూయలేని దుస్థితిలో ఉన్నారన్నారు. నిర్వహణ లేకనా లేక నాశిరకంగా నిర్మించినందున గేట్లుపోయాయా?అనేదీ తేలాల్సి ఉందన్నారు. తాత్కాలికంగా షట్టర్లు అడ్డం పెట్టినా నీరు పోతోందన్నారు. కనీసం ఇరిగేషన్ మంత్రి గానీ, అధికారులు గానీ సమీక్ష చేసిన దాఖలాలు కూడా లేవన్నారు. గుండ్లకమ్మ కింద ఆయకట్టులో మిర్చి పొగాకు ఆరుతడి పంటలు సాగులో ఉన్నాయన్నారు. తక్షణం గేట్లు మరమ్మతులు చేపట్టిసాగర్ నుంచి 2టీఎంసీలు నీటిని తెచ్చి ఆయకట్టులో పంటలు అందించాలన్నారు. గేట్లు కొట్టుకుపోవడానికి కారకులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.ఇక రాష్ట్రంలో రెండు వారాలకు పైగా అంగన్‌వాడీలు సమ్మెచేస్తుంటే సిఎంకు తెలియదంటూ మంత్రులు వ్యాఖ్యానించడం సిగ్గు చేట న్నారు. ఆయన నీరోచక్రవర్తిని తలపిస్తున్నారని ఆరోపించారు.

ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఉద్యోగాలు, భూములు ఇవ్వాలి

- ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్స్ 5 కోట్లు తెప్పించాలి
- జిల్లా కలెక్టర్‌ను కోరిన దళిత నేత నీలం నాగేంద్ర
- దళిత మంత్రి, వైసీపీ ఎమ్మెల్యేలు ఏడుగురు రాష్ట్రం ప్రతిపక్ష ఏకైక ఎమ్మెల్యే స్వామి కూడా సమావేశానికి రాకపోవడం ఎస్సీ ఎస్టీలపై అలసత్వానికి నిదర్శనం

విశాలాంధ్ర-ఒంగోలు : ఎస్సీ ఎస్టీ హత్యచార కేసుల్లో బాధితులకు ఉద్యోగాలు ప్రభుత్వ భూములు ఇవ్వాలని జిల్లా దినేష్ కుమార్ ను దళిత పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు కోరారు. బుధువారం స్థానిక కలెక్టరేట్ లో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సమావేశానికి ముందు కలెక్టర్‌ను ఎస్సీ ఎస్టీ బాధితులతో కలిసి నీలం నాగేంద్ర రావు కలిసారు.ఎస్సీ ఎస్టీ హత్య కేసుల్లో పోస్టు మార్టం ఆధారంగా రిలీఫ్ ఉద్యోగాలు భూములు ఇవ్వవలసి ఉండగా రెండేళ్లైన బాధితులకు రిలీఫ్ కూడా ఇవ్వటం లేదన్నారు. డిపెండెంట్స్ ఎవరనే అంశం పై 1995 రూల్స్ స్పష్టంగా వివరించి నప్పటికి కొర్రిలమీద కొర్రిలు వేస్తూ ఆర్డీవో ఎంక్వైయిరీ ఎంఆర్వో పేరుతో వైకుంఠపాళీ ఆట ఆడుతు న్నారన్నారు. హత్య కేసుల్లో సంవత్సరం తరువాత చీమకుర్తికి చెందిన దేవరకొండ రత్తమ్మ అను ఎస్టీ హత్య కేసులో తమ పోరాట ఫలితంగా రిలీఫ్ ఇచ్చారేగాని ఇంతవరకు వారాసులకు అడిషనల్ రిలీఫ్ గా ప్రభుత్వ ఉద్యగం గానీ మంత్లీ పెన్షన్ గానీ ఎందుకు ఇవ్వలేదని కలెక్టర్‌ను నీలం ప్రశ్నించారు. ఒంగోలు తాలూకా పోలీస్ పరిధిలోని పెర్నమిట్ట గ్రామంలో చింతగుంట్ల జీవన్ అనే దళిత యువకుడు అగ్రకుల రెడ్ల ముఠాచే హత్యకు గురైతే పోలీస్‌లు వైసీపీ మంత్రుల కనుసన్నల్లో కేసు అన్ డిటెక్టెడ్ చేసిన భార్యకు రిలీఫ్ ఉద్యోగం ఫైల్ కలెక్టరేట్‌లో కదలడంలేదన్నారు. జనవరి 2021వ సంవత్సరం డిసెంబర్ 28 వ తేదీన అంటే సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం ఒంగోలు నడి బొడ్డులో మాదిగ మహిళ కోడూరి శాంతి హత్యకు గురైతే కొడుకు, కుటుంబ సభ్యులు ఉన్నపటికీ తమరు వేసిన కొర్రిలతో ఆర్డీవో ఎంఆర్వోల రిపోర్టుల వలన నేటికీ రిలీఫ్ కానీ అడిషనల్ రిలీఫ్ కానీ ఎందుకు మంజూరు చెయ్యలేదని కలెక్టర్‌ను దళిత నేత నీలం నిలదీశారు. ఎస్సీ ఎస్టీ సమావేశానికి హాజరు కాకపోవడం దళితుల సంక్షేమం పట్ల ప్రజాప్రతినిధులకు ఉన్నా ఆపేక్షణకు అలసత్వానికి నిదర్శనమని నీలం నాగేంద్రరావు కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడారు. మాల మహానాడు నాయకులు దార అంజయ్య, కాకుమాను రవి, తానికొండ ఆనంద్, పాలేటి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

కంభంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర-కంభం : కంభంలో ఎంపీడీఓ కార్యలయం దగ్గర బుధవారం, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయు ఫెడరేషన్ ధర్నా నిర్వహించారు, ధర్నా యొక్క ప్రధాన ఉద్దశం, ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, పిఆర్సి, డిఏ అరియర్స్ చెల్లించాలని, ఏపీజీఎల్, పిఎఫ్ లోన్లు క్లోజర్లు మరియు సరెండర్ లీవ్ బకాయిలు వెంటనే చెల్లించాలని, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మూడు మండలాల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘ జిల్లా కార్యదర్శి ఐ. వి. రామిరెడ్డి, కంభం మండల ప్రధాన కార్యదర్శి కె. సునీల్, వి. వెంకటేశ్వర్లు, ఐ, తిరుపతయ్య, లక్ష్మి రెడ్డి, డి, ఖాసీంవలి మరియు మూడు మండలాల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యయులు పాల్గొన్నారు.

మిరియాల శ్రీనివాసరావును ముద్రగడతో కలిసి పరామర్శించిన ఆకుపాటి

విశాలాంధ్ర-పామూరు: గుంటూరులో శస్త్ర చికిత్స చేయించు కుని నివాస గృహంలో విశ్రాంతి తీసుకుంటున్న మిరియాల శ్రీనివాసరావును కాపు ఉద్యమ నేత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంతో కలసి పట్టణ రెండో ఎంపీటీసీ ఆకు పాటు వెంకటేష్ బుధవారం పరామర్శించడం జరిగింది. శ్రీనివాసరావు ఆరోగ్య యోగక్షేమాలను అడిగి వెంకటేష్ తెలుసుకున్నారు. పుప్పాల రామ్మూర్తి, వల్లం విజయ్, ఆవుల నారాయణ, కటకం భాను తదితరులు వున్నారు.

యశ్వంత్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్

క్రిస్మస్ కప్పు విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : క్రిస్మస్ పర్వదినాని పురస్కరించుకొని యశ్వంత్ మెమోరియల్ క్రికెట్ కప్ టోర్నమెంట్ నెల్లూరు బస్టాండ్ లోని డీఆర్ఆర్ఎం హై స్కూల్ గ్రౌండ్‌లో వారం రోజులు పాటు నిర్వహించారు. ఈపోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ వ్యాపారవేత్త మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినంగా సందర్భంగా క్రీడాకారులను ప్రోత్సహించే కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఏడాది యశ్వంత్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తూ క్రీడాకారులలోని నైపుణ్యం వెలివేతీస్తు, నిర్వాకుడు చిక్కాల కిరణ్ కుమార్ క్రీడాకారులను ప్రోత్సహించడంలో ముందుంటారని అభినందించారు. సంక్రాంతికి కూడా ఇదే విధంగా పోటీలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కాకుమాను సునీల్, కొప్పెర్ల విజయ్, సినీ నటుడు దన్నారపు మస్తాన్ రావు, స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్, ఏజే సొల్యూషన్ ప్రియా, మండవ లావణ్య, కోచూరి శ్రీదేవి, సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ సర్దార్ భాష, ఎస్వి షాపింగ్ మాల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మారెళ్ళ వెంకటేశ్వర్లు కాశీరత్తమ్మ సేవా ట్రస్ట్ ఆర్థిక సహకారంతో 50 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. స్పోర్ట్స్ కమిటీ నిర్వాహకులు మండవ మురళీకృష్ణ, మారెళ్ళ సుబ్బారావు లను ఘనంగా సత్కరించారు.

ద్రోణాదుల సుబ్రహ్మణ్యం వర్ధంతి

విశాలాంధ్ర-పొన్నలూరు : విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, విద్యా దాత, కీర్తిశేషులు ద్రోణాదుల సుబ్రహ్మణ్యం నాలుగవ వర్ధంతి సందర్భంగా మండలంలోని ముండ్లమూరి వారి పాలెం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు ఆలిండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు పోడియంను బహుకరించారు. కేశవరావు మాట్లాడుతూ ద్రోణాదుల సుబ్రహ్మణ్యం ముండ్లమూరి వారిపాలెం గ్రామంలో విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు.